ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 12
సంచిక : 76
పేజీలు : 3
శుక్రవారం, అక్టోబర్ 24, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి
# ఎకరం భూమి

- క్యాబినెట్ సమావేశంలో ఆమోదం
- ధన్యవాదాలు తెలిపిన మంత్రి తుమ్మల



**టీ మీడియా, అక్టోబర్ 23,ఖమ్మం:** జిల్లా కాంగ్రెస్ నూతన కార్యాలయానికి ఎకరం ప్రభుత్వ భూమి కేటాయింపు చేస్తూ నేటి క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కాలం చెల్లటంతో నూతన కార్యాలయం నిర్మాణం కోసం ప్రభుత్వ భూమి కేటాయింపు చేయాలని మంత్రి తుమ్మల గాకి డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ 21 ఫిబ్రవరి 2024 న రెప్రజెంటేషన్ చేయగా, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు గౌరవ సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.నేడు అక్టోబర్ 23 గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం ఎకరం ప్రభుత్వ భూమి కేటాయింపు చేస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపారు.ఎన్.ఎస్పీ లో ఎకరం భూమి కేటాయింపు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు.నూతన జిల్లా పార్టీ కార్యాలయం కోసం ప్రభుత్వ భూమి కేటాయింపు పట్ల సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు.

# సింగరేణిలో మట్టి మాఫియా



- అధికారుల నిర్లక్ష్యం
- ప్రజల్లో ఆగ్రహం

**టీ మీడియా, అక్టోబర్ 23, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో పొలంపల్లి గ్రామం నాగయ్యగుంపు గుట్టలో,ఉసిరికాయలపల్లి ఆర్చి వద్ద మట్టి మాఫియా బీభత్సం సృష్టిస్తోంది.

**రాత్రి, పగలు తేడా లేకుండా**

ప్రభుత్వ భూములు, చెరువులు, గుట్టలను యంత్రాల సాయంతో తవ్వి లారీల్లో తరలిస్తున్నారు. ఈ అక్రమ మట్టి దందాలు మండలంలో కొత్తగా కాకుండా రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.గ్రామాల మధ్య రోడ్లపై ట్రాక్టర్లు, లారీలు ఎడతెరిపి లేకుండా అధికారుల ముందే తిరుగుతున్నా మాత్రం నిశ్శబ్దంగా ఉన్నారు.

**చీకట్లో జేసీబీలు , పగలు లారీలు**



ఈ పరిస్థితి చూడటానికి ఎవరు లేరు.ఏ అధికారి ముందుకు రావటంలేదు. ఒకవేళ అధికారుల కు సంచారం ఇవ్వగానే వాళ్ళు వచ్చేలోపే జెసిబి లు,ట్రాక్టర్లు, టిప్పర్లు మాయం అవుతున్నాయని

మిగతా 3లో



## ఖరీఫ్ నాటికి
# పాలేరు కెనాల్ పనులు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- భూసేకరణ పనులను పూర్తి

**టీ మీడియా, అక్టోబర్ 23, ఖమ్మం:**2026 ఖరీఫ్ సీజన్ నాటికి సారునీరు అందించే విధంగా ప్రణాళికతో సీతారామ పాలేరు కెనాల్ టన్నెల్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు, దమ్మాయిగూడెం లలో జరుగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 16వ ప్యాకేజీ లోని పాలేరు లింకు కెనాల్ టన్నెల్ పనులను గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 2026 ఖరీఫ్ నాటికి గోదావరి, మున్నేరు జలాలను మన ప్రాంత రైతులు వినియోగించుకునే విధంగా చేపట్టిన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ పనులు వేగవంతంగా అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 8.2 కిలోమీటర్ల సొరంగం తవ్వకం పనులకు గాను ప్రతిరోజు 24 మీటర్ల మేర పనులు చేపట్టి ఇప్పటి వరకు నాలుగు కిలోమీటర్ల పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన టన్నెల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా పోచారం వద్ద పెండింగ్ ఉన్న భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డిఇ రమేష్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల తహసీల్దారు విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈఎస్ఐ వైద్య సేవలు
## కాంట్రాక్ట్ కార్మికుల పాలిట ఒక వరం

- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్

**టీ మీడియా, అక్టోబర్ 23, మణుగూరు:**ఈ ఎస్ ఐ వైద్య సేవలు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పాలిట ఒక వరమని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అన్నారు. గురువారం మణుగూరు ఏరియా జిఎం కార్యాలయం సమావేశ మందిరంలో కాంట్రాక్టర్ల మరియు కాంట్రాక్ట్ కార్మికుల ఈఎస్ఐఐ వైద్య సేవల కొరకు రెండు రోజులపాటు నిర్వహించే రిజిస్ట్రేషన్ ప్రక్రియను జీఎం దుర్గం రాంచందర్ లాంచనంగా ప్రారంభించినారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పాలిట ఈఎస్ఐఐ ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ వైద్య సేవలు ఒక వరం. లాంటిదని, బహుళ ప్రయోజనకర పథకం అని, కాంట్రాక్ట్ కార్మికులకు ఎంతగానో లబ్ధి చేకూర్చుతుందని చెప్పారు. ఈ పథకం అమలుకు కృషిచేసిన సింగరేణి సి ఎండి ఎన్. బలరాం ఐఆర్ఎస్ కృషి ప్రశంసనీయమని అన్నారు.వైద్యం ఈనాడు ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, ఇలాంటి సమయంలో కాంట్రాక్ట్ కార్మికులతో పాటు వారి కుటుంట సభ్యులకు వర్తించే విధంగా మెరుగైన వైద్య సదుపాయాలు మరియు అనేక సంక్షేమ పథకాలు ఈఎస్ఐఐలో ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకు మెడికల్ కాలేజీల్లో సీట్ల ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో మంచి అంశమని అన్నారు.కాంట్రాక్ట్ కార్మికులకు ఇది బహుళ ప్రయోజనకర పథకం కావున ప్రతి కాంట్రాక్టర్



తమ కార్మికులను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మణుగూరులో ఒక డిస్పెన్సరిని ప్రారంభించాలని ఈఎసిఐ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ అధికారులకు

మిగతా 3లో



## అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచాలి

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్

3లో...





## అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచాలి

- పదవ తరగతి పరీక్షలకు సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్

**టీ మీడియా , అక్టోబర్ 23, మహబూబాబాద్:**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్కుమార్సింగ్అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో లి తో కలిసి కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరచడానికి, హాజరు శాతాన్ని పెంచడానికి ఎం.ఈ.ఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎం లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ నైపుణ్యాలపై దృష్టి సారించి, ప్రత్యేక పఠన మెరుగుదల ప్రణాళికను అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచడం, అక్షరాస్యతను అభివృద్ధి చేయాలని అన్నారు.పదవ తరగతి ఫలితాల్లో ఇంతకు ముందు సంవత్సరంలో పేలవమైన పనితీరును కనబరిచిన పాఠశాలలపై దృష్టి పెట్టి ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని, రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఉపాధ్యాయులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని అన్నారు. ఎం.ఈ.ఓ లు మండలంలోని ప్రతి పాఠశాలను ఖచ్చితంగా సందర్శించి ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి, రికార్డు పరంగా అన్ని అంశాలపై చర్చించాలని, విద్యార్థులకు బోధనా పద్ధతులను, సందేహాల నివృత్తి, విద్యార్థుల హాజరు శాతం మెరుగుదల వంటి అంశాలపై సమావేశాలు నిర్వహించి ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. అందుకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు.ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై ఎప్పటికప్పుడు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మంచి ఫలితాలను రాబట్టేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులను ప్రతి సబ్జెక్టులో ఉత్తములుగా తీర్చిదిద్దాలని వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయుడితో శిక్షణ ఇప్పించి విద్యార్థి యొక్క సందేహాలను నివృత్తి చేసి ప్రతిభావంతునిగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో సబ్జెక్టుల వారిగా ప్రత్యేక ప్రతిభా పాఠవాలు కలిగిన ఉపాధ్యాయులతో పాఠాలు భోదించి విద్యార్థుల పఠన సామార్థ్యాన్ని పెంచాలన్నారు, సందేహాలను నివృత్తి చేయాలన్నారు.అంతకు ముందు సంవత్సరం ఉత్తీర్ణతలో వెనుకబడిన పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి పాఠశాల పై ఎం.ఈ.ఓ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభా పాఠవాలను సమయానుకూలంగా ఒక ప్రత్యేకమైనటువంటి సందర్భాలలో ప్రతి ఒక్క విద్యార్థికి తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, ఎం.ఈ.ఓ లు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

### ఈఎస్ఐ వైద్య సేవలు

.ఆయన కృత్ఞతలు తెలిపారు.ఈ ఎస్ ఐ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ సాయి కుమార్ మాట్లాడుతూ ఈఎస్ఐఐ వైద్య సేవల ప్రయోజనాలను వివరించారు. బీమా చేయబడిన కార్మికులు మరియు వారి కుటుంటాలకు వివిధ రకాల వైద్య సివలను అందిస్తుందని తెలిపారు. చికిత్సలో సాధారణ వైద్య సంప్రదింపులు, చికిత్స, మందులు, నిపుణుల సంప్రదింపులు, ఆసుపత్రి చేరిక సేవలు ఉంటాయని చెప్పారు. ఇసిపేషంటే సేవలు, నిపుణుల సేవలు, మందులు మరియు ఇంటెకన్లు ఉచితంగా లభిస్తాయని, ఆయుష్ వైద్య పద్ధతులు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఇతర ప్రయోజనాలలో ఉద్యోగం కోల్పోయిన వారికి నగదు భృతి, మరణించినవారి ఆధారపడిన వారికి భృతి, మరియు 21,000 రూపాయలలోపు నెలవారీ జీతం పొంది కార్మికులకు ఈ సేవలు వర్తిస్తాయని వివరించారు.ఈ పథకం కాంట్రాక్ట్ కార్మికుల పాలిట లబ్ది చేకూర్చే మంచి పథకమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం దుర్గం రాందర్ , ఎస్. ఓ టు జీఎం బి. శ్రీనివాసాచారి , డీజీఎం ఏర్పనల్ ఎస్. రమేష్ , కార్మిక సంఘాల నాయకులు వై. రాజగోపాల్, వత్సవాయి కృష్ణంరాజు , ఎస్.డి.నా సర్పాపా ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మకులు ఈ ఎస్ఐ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ సాయి కుమార్ ని పుష్పగుచ్ఛం మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్. ఓ టు జిఎం బి. శ్రీనివాసాచారి, డిజిఎం పర్సనల్ ఎస్. రమేష్, వై.వి.ఎల్. వం ప్రసాద్, ఎల్. తిరుపతి ఏర్సనల్ మేనేజర్ కార్మిక సంఘాల నాయకులు కట్ల శ్రీనివాస్, సాయిల సురేష్, సివిల్ ఈ ఈ ప్రవీణ్ కుమార్, పలు గనుల సంక్షేమ అధికారులు, మేనేజ్మెంట్ ట్రైనీలు ఎస్. చంద్ర కిరణ్, సిహచ్, సాయి శ్వేత, బి. వంశీకృష్ణ, డి. సాయి మౌనిక మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### సింగరేణిలో మట్టి మాఫియా

స్థానికులు మండిపడుతున్నారు.మేము వస్తున్నాం మీరు వెళ్ళిపోండి అని అధికారులు ఈ మాఫియాకు చెప్పి వస్తున్నారేమో అని వదంతులు లేకపోలేదు. ఇల్లందు రోడ్డు పరిసర ప్రాంతాల్లో భూగర్భ మట్టిని అక్రమంగా తవ్వి రియల్ ఎస్టేట్ పనులకు, ప్రైవేట్ కాంట్రాక్టులకు, పెట్రోల్ బంకులకు, చర్చిలకు తరలిస్తున్నారని సమాచారం. అధికారుల తనిఖీలు జరుగుతాయనే సమాచారంతో దళారులు ముందుగానే గుట్టలను మాయం చేస్తూ వ్యవస్థను మోసం చేస్తున్నారు.పర్యావరణం నాశనమవుతోంది, చెరువులు క్రమంగా ఖాళీ అవుతున్నాయి, కానీ అధికారుల నుండి ఎటువంటి కఠిన చర్యలు లేకపోవడం మట్టి మాఫియాకు బలం ఇస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.గ్రామస్థులు, రైతులు గట్టిగా స్పందిస్తూ %–% మండలంలో చట్టం ఉందా– లేక మాఫియాదే రాజ్యమా అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి సంయుక్త బృందాలను ఏర్పాటు చేసి మట్టి దందాలను అరికట్టాలని, అక్రమంగా తవ్విన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.మండల తహసీల్దార్, మైనింగ్ అధికారులు, పోలీసు విభాగం సంయుక్తంగా చర్యలు చేపట్టి ఈ మాఫియా మూలాలను తవ్వి పారేయాలంటూ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకి అవసరమైన సదుపాయాలు

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**టీ మీడియా, అక్టోబర్ 23,కొత్తగూడెం :**వైద్య విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, కళాశాల అన్ని విభాగాలు, వసతులు, నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ కలెక్టర్ కొత్తగా నిర్మాణంలో ఉన్న హాస్టల్ వసతి భవనాన్ని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ఎంబీ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య కళాశాల అభివృద్ధి అంటే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి అని,వారికి సౌకర్యవంతమైన వసతి, పరిశుభ్రమైన ఆవరణ, ఉత్తమ విద్యా వాతావరణం, ఆధునిక పరికరాలు అందుబాటులో ఉండాలి అన్నారు. వైద్య విద్యార్థుల భవిష్యత్తు దేశ ఆరోగ్య రక్షణకు పునాది అవుతుంది కాబట్టి కళాశాల అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకోవాలి అని ఆయన అన్నారు.కళాశాల ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలను నాటలని, విద్యార్థులలో పర్యావరణ స్ఫూర్తి పెంపొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు సులభంగా కళాశాలకు చేరుకునేలా బస్సు ఏర్పాటుకు ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసి బస్సు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.వైద్య విద్యార్థులకు మెరుగైన బోధన వాతావరణం కల్పించేందుకు ల్యాబ్లు, లెక్చరర్ గ్యాలరీ, క్లాస్రూములు, లైబ్రరీ వంటి కళాశాల విద్యార్థులకు మెరుగైన బోధన, శిక్షణ అందించేందుకు అవసరమైన మౌలిక వసతులపై పూర్తి నివేదికను సమర్పించాలనీ,



దానిపై ప్రాధాన్య క్రమంలో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది లెక్చరర్ గ్యాలరీ ఏర్పాటుకు విజ్ఞప్తి చేయగా, దానిని త్వరలోనే అమలు చేసేలా చర్యలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు.పర్యటనలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, డాక్టర్ సురేష్ బాబు వార్డెన్, కోటేశ్వరరావు ఏడిఈ, అధ్యాపకులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు





## గాడి తప్పుతున్న హాస్టల్ పర్యవేక్షణ..

**-6 గంటలు పాటు ఆందోళన**

**టీ మీడియా, అక్టోబర్ 23,పెనుబల్లి:**ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం టేకులపల్లి లోని మోడల్ స్కూల్ అనుబంధ కేజీబీవీ హాస్టల్ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు.హాస్టల్ ప్రాంగణంలోనే ఆందోళన దిగారు. తమ సమస్యలు పట్టించుకునే నాధుడే లేకపోవడంతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ నేతలను సంప్రదించి, హాస్టల్ ప్రాంగణంలోనే 6 గంటలు పాటు మధ్యాహ్నం భోజనం తినకుండా సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన ధర్నా నుద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం వడ్డించకుండా ఆహారం లో పురుగులు, రాళ్ళు నీళ్ల చారు కూడిన ఆహారం అందించడం అన్యాయమన్నారు.విద్యార్థుల నోటికాడ కూడును లాక్కుంటూ వారికి అందాల్సిన పౌష్టికారాన్ని మింగేస్తున్నారని విమర్శించారు. ముమ్మాటికీ అధికారుల నిర్లక్ష్యం తోటే ఇదంతా జ ం ´ ం ౧ ´ ం త ´ ం ం ద ´ ని ఆరోపించారు.పెచ్చులుడుతూ,శిథిలావస్థ లో ఉన్న హాస్టల్ భవనాన్ని కూల్చి నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. వాష్రుఉమ్స్ దుర్వాసన వస్తున్నాయని,త్రాగడానికి బోర్ నీళ ్,కాలకృత్యాలు కోసం నీళ్ళు కూడా లేవని అన్నారు. తమకు సమస్యలు ఉన్నాయని ప్రశ్నించిన విద్యార్థినుల పట్ల అసభ్య పదజాలలతో తిడుతూహాస్టల్ నుంచి పంపిస్తామని బెదిరిస్తున్నా సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని అన్నారు.తీవ్ర అసౌకర్యల నడుమ ఉన్న పాఠశాల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలసి జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని ప్రకటించారు. ఎస్ఎఫ్ఐ సహకారంతో ఆందోళన దిగిన విద్యార్థుల పోరాటానికి మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మరియు జిల్లా అధికారులు దిగివచ్చి సమస్యల పరిష్కారం కోసం హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆలస్యంగా భోజనం చేసి శాంతించారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు, డివిజన్ నాయకులు పర్వీన్ ,బాలాజీ, సత్య, భాను, స్వప్న, నిహారిక, పూజిత, కళ్యాణి ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు

**టీ మీడియా, అక్టోబర్ 23,దుమ్ముగూడెం :** మండలంలో అంగన్వాడీ పక్కా భవనాలు లేని వాటిని గుర్తించి నివేదిక అందజేయాలని ఐసిడిఎస్ బాధ్యులకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రామ్ సూచించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో సమావేశపు మందిరంలో నిర్వహించిన సమావేశంలో ముందుగా వ్యవసాయ శాఖ అధికారి ఏవో నవీన్ కుమార్ ఆ శాఖ ద్వారా జరుగుతున్న ప్రగతి వివరించారు. మండలంలో బాండ్ వ్యవసాయం అధికమైందని, దీని మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ విషయమే రైతులలో అవగాహన పెంచాలని ఎమ్మెల్యే ఏవోకు సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల లో ఖాళీ పోస్టుల భర్తీ విషయమై చర్చించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ చర్చ విషయంలో మరోసారి సమావేశానికి డిఎంహెచ్వో, లేదా డిప్యూటీ డీఎంహెచ్వో హాజరు కావాలని ఆదేశించారు. మండలంలో మిషన్ భగీరథ తీరు పై ఆ శాఖ అధికారులతో మాట్లాడారు. రామారావు పేటకు తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొందని, తరచూ పైప్ లైన్ లీకేజీలు మండలంలో ఎందుకు ఏర్పడుతున్నాయన్న విషయంపై ఏఈ నుంచి వివరణ కోరారు. పెద్ద కమలాపురంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి లేకపోవడంపై ఏఈ నితిన్ నుంచి వివరణ కోరారు. విద్యుత్ శాఖ ద్వారా జరుగుతున్న పురోగతిపై ఆ శాఖ అధికారులతో చర్చించారు. మండల వ్యాప్తంగా 7500 విద్యుత్ కలెక్షన్లకు గృహజ్యోతి వర్తింప చేస్తున్నామని 80 శాతం మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని లైన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ ఎమ్మెల్యేకు వివరించారు. భద్రాచలం నుంచి ఆంధ్ర ప్రాంతం మినహా చర్ల



వరకు 56 కి మీ మేర ప్రధాన రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 125 కోట్లు మంజూరు చేసిందని, ఈనెల 28న ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ జరగనున్నట్లు ఆర్ అండ్ బి డిఈ హరిలాల్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రాం, ఎంపీ ఓ రామకృష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.